

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 7 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# నల్లగొండ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





- ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలి
- నల్గొండ అభివృద్ధికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు నేరుగా తీసుకువస్తా
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:.**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రోడ్లు, భవనాల, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పలు డివిజన్లో శుక్రవారం పర్యటించి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్పొరేటర్లను గెలిపిస్తే నల్గొండ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు.
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమట రెడ్డి వెంకట్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. పానగల్లు మీదుగా కొనసాగిన ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, ముందు భాగములో నిలిచారు. 5వ డివిజన్ లో మంత్రి ప్రచారం నిర్వహించారు. ఆ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న జ్ఞానేశ్వరి గణేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని ఆయన భరోసా ఇచ్చారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య వ్యవస్థ బలోపేతం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి, చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు ఈ వార్డులో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నేను చేసింది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే డివిజన్లో కాలనీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదు వారి కుటుంబంలో నలుగురే అభివృద్ధి చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు (మిగతావార్త 2వ పేజీలో )

### పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేలా

# ఏర్పాట్లు చేయాలి

**మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాల గురి చేయకుండా చూడాలి**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని రాష్ట్ర డిఐజి మహేష్ భగవత్‌లతో కలిసి హైదరాబాద్ నుండి మున్సి పల్ ఎన్నికల పై ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జనరల్ అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలను చేశారు.డి ఐ జి మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు, ప్రలోబాలకు గురి చేసే సామాగ్రిని ఎప్పటికప్పుడు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని, అలాగే అంతరరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని, రౌడీ షీట్ నమోదైన వారిపై పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ షాడో టీమ్ నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఎన్నికల ఓట్ల (మిగతావార్త 2వ పేజీలో )

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊశీజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. (మిగతావార్త 2వపేజీలో)

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పి ఓ , ఏ.పి.ఓ శిక్షణ తరగతులలో , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి ఓ, ఏపి.ఓ ల శిక్షణ తరగతులలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్. హనుమంతరావు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు చాలా జాగ్రతగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. పోలింగ్ సామాగ్రిని ఉదయం 8 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఉండాలన్నారు. పోలింగ్ సామగ్రి అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ వచ్చాయా లేదా చెక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా అని ముందస్తుగానే చెక్ చేసుకోవాలన్నారు. స్వస్తిక్ గుర్తు, మున్సిపాలిటీలకు సంబంధించిన స్టాంపులు అన్ని వచ్చాయ లేదా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో



ప్రతి ఒక్క ఓటరు తన ఓటును బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున సమయపాలన పాటించడంతోపాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రకియ ముగిసిన తర్వాత మళ్లీ పోలింగ్ సామగ్రిని జాగ్రత్తగా తీసుకోవాలి రిసెప్షన్ కౌంటర్ లలో అప్పగించాలని తెలిపారు. ప్రతి పిఓ, ఏ.పి.ఓ అధికారి తన బాధ్యతను సమర్ధంగా నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, పిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారులి

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి- అభివృద్ధి బాధ్యత నాది





## పురపోరు ప్రచారంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి

కోదాడ , మేజర్ న్యూస్: కోదాడ మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీకి పంపిస్తే ,అభివృద్ధి బాధ్యత నాది అని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి ఓటర్లకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 14,35, 29,30 వార్డులలో అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అవన్నీ పూర్తి కావడంతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, మహబూబ్ జానీ,ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, చింతలపాటి శ్రీనివాసరావు,అభ్యర్థులు పారా సత్యవతి సీతయ్య, కందుల కోటేశ్వరరావు, నెమ్మాది దేవమణి, పాశం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఊపందుకున్న సిద్ధార్థ ఎన్నికల ప్రచారం

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలో మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయ కులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నేతృత్వంలో చేపట్టిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం రూపొందుకుంది.మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి లతో కలిసి యువనేత సిద్ధార్థ విస్తృత ప్రచా రం చేపట్టి మిత్రపక్షాల గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ తిరిగి తనదైన శైలిలో మహిళలు యువకుల మద్దతునుకూడగడుతున్నారు.మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువనేత నల్లమోతు సిద్ధార్థ ఎన్నికల రంగంలోదూసుకు పోతున్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డిలతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచే మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పర్యటించిన సిద్ధార్థ, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలక రించారు. ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థుల గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మహిళలు, చిన్నారులతో కలిసి నృత్యాలు చేస్తూ, వారితో సెల్ఫీలు దిగుతూ



సందడి చేశారు. శుక్రవారం రావడంతో పలు మసీదుల వద్దకు వెళ్లి ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధి సాధనకు భారత రాష్ట్ర సమితి కట్టుబడి ఉందని దీనికి ఉదాహరణ గత కెసిఆర్ పాలనలో మిర్యాలగూడ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే సజీవ సాక్షాలు అన్నారు.

## గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుందాం

## బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: తెలంగాణలో గంగా జమునా తెహజీబ్ సంస్కృతినికాపాడుకుందామని ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్పార్టీ ఎల్లప్పుడూపెద్దపీటవేస్తుందని,గతంలో చేపట్టిన సంక్షేమ పథకాలేఇందుకునిదర్శనమని మిర్యాలగూడపట్టణ అభి వృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికలలో మిత్రప క్షాల అభ్యర్థులనుఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు.శుక్రవారం ప్రార్థ నల అనంతరం పట్టణంలోని పలు ప్రధాన మసీదుల వద్దకు వెళ్లిన ఆయన, అక్కడి ముస్లిం పెద్దలనుముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరగబో యే ఎన్నికలలో మిత్రపక్షాల అభ్యర్థుల గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారి టీతో గెలిపించి, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ముస్లిం మైనార్టీ నాయకులు మగ్దుంపాషా, షేక్ మౌలాలి, రఫీ పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్ ఛార్జ్ డాక్టర్ సమత ఆరోపించారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. డబల్ ఇంజన్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మున్సిపల్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించినట్లయితే సురక్ష బీమా యోజన, తదితర బీమా పథకములను పట్టణ వాసులందరికీ తమ సొంత డబ్బులతో చేయించనున్నట్లు, విరివిగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా ప్యూరిఫైడ్ నీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు బొట్టు అబ్బయ్య, కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, మనోహర్, మల్లేష్, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే డివిజన్లో మిగులు ఉన్న పెండింగ్ పనులు అన్నిటినీ పూర్తి చేయిస్తాను.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ గా అయినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు నేరుగా తీసుకువస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలిపిందన్నారు. ఈ ఎన్నికలు పేద ప్రజలకు మేలు చేసే ఎన్నికలన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు, అర్హులైన ప్రతి పేదవారికి సొంతిల్లు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నల్లగొండలో 48 డివిజన్లో48 డివిజన్లలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డిని అడిగి నల్లగొండకు ఎక్కువ నిధులు తెస్తానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను మంత్రి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డిసిసి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పున్న గణేష్, కాంగ్రెస్ నాయకులు పున్న పవన్ కుమార్పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

లెక్కింపు, అనంతర ప్రక్రియలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూజిల్లా లోని నల్గొండ కార్పొరేషన్,6 మున్సిపాలిటీలఎన్నికలను 164 ప్రాంతాలలో నిర్వహించటం జరుగుతుందని , సమస్యాత్మకంగా గుర్తించిన ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్త్ మధ్య ఎన్నికలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని, 47 రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని ఎక్కడా సమస్యలు తలెత్తకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహిస్తామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రమేష్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 17,33,509/-

## విద్యార్థులు ప్రణాళిక వేసుకొని కష్టపడి చదవాలి:జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లా డుతూ.... పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, పరీక్షల సన్న ద్ధత పై విద్యార్థులను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకు న్నారు.విద్యా ర్థు లతో ముఖ్యంగా సి'కేటగిరీ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారికి రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా చదవ ాలని, వెనుకబడిన సబ్జెక్టులను ప్రతిరోజు ఒకటికి రెండుసార్లు చదవాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సి క్యాటగిరి విద్యార్థుల పై మరింత దృష్టి పెట్టి ఫలితాలను మెరుగుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొట్టే చేతికి ఆయుధం, దొంగ చేతికి తాళం ఇవ్వొద్దు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, మేజర్ న్యూస్ః** పట్టణంలో వార్డుకు కౌన్సిలర్ను ఎన్నుకోవడం అంటే మీ ఇంట్లో మనిషిని ఎన్నుకోవాలని ఫోన్ చేస్తే మీ ఇంటి ముందుకు వచ్చే వాళ్ళు ఎన్నిక కావాలని అప్పుడే మీ ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని మీ ఓటుకు న్యాయం జరుగుతుందని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 16, 18 వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30ఏళ్ల సీనియర్ నాయకులు టిఆర్ఎస్ లో భారీ ఎత్తున చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి మనిషిని వదిలి బయటి వ్యక్తికి అవకాశం ఇవ్వవద్దన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 30 సంవత్సరాలుగా మూసి మురికి నీటిని తాగిన ప్రజలకు స్వచ్ఛమైన కృష్ణ నీటిని మిషన్ భగీరథ ద్వారా అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రౌడీయిజం గుండాయిజం దందాలు పెరిగాయని అలాగే వాళ్ళు మన ఆస్తులు తింటుంటే వాళ్లు పెంచిన దోమలు మన రక్తం పిలుస్తున్నాయన్నారు. గత రెండేళ్ల సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూపాయి పని చేయలేదని ఎక్కడ తట్టెడు మట్టి కూడా పోయ లేదన్నారు. దొంగలంతా ఒక్కటై వార్డులు



పంచుకున్నారని కొట్టే చేతికి ఆయుధం దొంగ చేతికి తాళం ఇవ్వవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకి 2500 వస్తాయని ఆశపడ్డారని, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు స్కూటీల వస్తాయని కన్న కలలు కల్లాలుగా మిగిలాయన్నారు. ప్రజలు అన్ని గమనించాలని మీ ఇంటి ముందు ఉంటూ మీరు పిలిస్తే వచ్చే వ్యక్తిని కౌన్సిలర్ గా గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ఇస్లావత్ రామచందర్ నాయక్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఆయా వార్డుల అభ్యర్థులు రంగినేని ఉపేందర్ రావు, వాంకుడోత్ సక్రు నాయక్, నాయకులు రాంబాబు డాక్టర్ బక్కయ్య, అమృనాయక్, గౌతమ్, నరేష్, జ్యోతి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో ప్రచారం చేసిన ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి





**హాలియా, మేజన్ న్యూస్ః** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని,హాలియా పట్టణ కేంద్రంలోమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చింతల చంద్రారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కోరినారు, అధిక సంఖ్య లోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,పట్టణ ప్రజలు,చీూఖ× యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు మరియు పట్టణ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ చింతల చంద్రారెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని స్థానిక శాసనసభ్యులు జయవీర్ కుందూరు అభ్యర్థించారు.

## ఇమ్రాన్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**పట్టణంలోని 10వ వార్డులో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గడపగడపకు తిరుగుతూ ఓటర్లను సిలిండర్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం మద్దతుతో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఎండీ ఇమ్రాన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యక్తి ఇమ్రాన్ అని, కార్మికులు, పేదలు, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. పదో వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ఇమ్రాన్ విజయం అత్యంత అవసరమని తెలిపారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డులో ఇమ్రాన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బాలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, సామల భాస్కర్ నాయకులు గాదెగాని మాణిక్యం చింతల మల్లేష్ బద్దం వెంకట్ రెడ్డి షర్ఫోద్దీన్ సతీష్ అదిల్ ఇర్ఫాన్ రిజ్వాన్ వార్డు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు.

## 28వ వార్డ్ అభ్యర్థి సుదగాని సరితని గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం ప్రచారం



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ఃపట్టణం 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూదగాని సరిత రాజు గౌడును గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. భువనగిరి పట్టణం మీనానగర్ కాలనీలోని కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటికి ప్రచారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం హాజరై మాట్లాడారు మీనానగర్ కాలనీ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూదగాని సరిత రాజు గౌడ్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## అసాంఘిక కార్యక్రమాలపై కొరడా తప్పదు

### పేకాట సావరం పై దాడి, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామ శివారులో గల పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు నిందితులు పెంజెర్ల రాజేందర్, దేవరి వేణు రాజ్, కోరంపల్లి సతీష్ లను అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు, మరి కొంతమంది వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2,07,000 రూపాయల నగదు, మూడు కార్లు, రెండు సెట్ల పేకా ముక్కలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వాసాలమర్రి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆర్గనైజ్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట సావరం పై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు ఎవరైనా పేకాట ఆడిన ఆర్గనైజ్ చేసిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొంగరాల యేసు రాజును గెలిపించండి




**హాలియా, మేజర్ న్యూస్ః.**నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,హాలియా పట్టణ కేంద్రంలో,మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొంగరాల యేసురాజు ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తెలిపారు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,పట్టణ ప్రజలు,చీూఖ× యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు మరియు పట్టణ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ బొంగరాల యేసురాజు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని అభ్యర్థించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

## మానవత్వం చాటుకున్న పాల్వాయి సర్పంచ్

### వానరానికి హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు





**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**నేటి సమాజంలో మనుషులకే సాయం చేసేవారు కరువవుతున్న తరుణంలో, ఒక మూగజీవి పట్ల తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. నల్లగొండ జిల్లా పాల్వాయి గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత ్యనారాయణ.శుక్రవారం నాడు పాల్వాయి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న దేవరకొండ - నల్లగొండ ప్రధాన రహదారిపై ఒక వానరం (కోతి) ప్రమాదవశాత్తు వాహనం ఢీకొని మరణించింది. ఈ విషయం గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణకు సమాచారం అందించారు.అందిన వెంటనే స్పందించిన సర్పంచ్ సత్యనారాయణ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. మరణించిన వానరాన్ని చూసి చలించిపోయిన ఆయన, దానికి హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. మరణించిన కోతిని పూలమాలలతో అలంకరించి, డప్పు వాయిద్యాల మధ్య, గ్రామ పెద్దల సమక్షంలో శోభాయాత్రగా తీసుకువెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని 13,12,7,6,5,11 వార్డులలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు గుండు మధు ,చింతకింది శ్వేత కిరణ్, రాపోలు కావ్య వేణు కర్నాటి వరలక్ష్మి నరసింహ ,బాత్క లింగస్వామి, కుడికాల బలరాం లను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ నంద్యాల దయాకర్ రెడ్డి, తుంగ బాలు,మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి సిలివేరు బాల నరసింహ, ముత్యాల మహిపాల్ రెడ్డి ,కందాల సుధాకర్ రెడ్డి , భోగ కిరణ్ కుమార్,సీత శ్రవణ్ ,వంగూరి పెంటయ్య, గోరంటి ప్రదీప్ రెడ్డి, మక్బూల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## -పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల,మాజీమంత్రి మోత్కుపల్లి,ఎమ్మెల్సీ నెల్లికంటి

**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని చల్లూరు గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్ద మనుషులు, సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. కురుమ సంఘం ఐక్యత, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, కురుమ సంఘానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని. చల్లూరు కురువ సంఘ భవనానికి నిధులు కేటాయిస్తానని అన్నారు. కురుమ సంఘం ఐక్యత సమాజానికి ఆదర్శం, సాంప్రదాయాలు సాంస్కృతి కాపాడుకుంటూ ముందుకు సాగాలని విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలన్నారు. కురుమ సంఘం అభివృద్ధికి తన పూర్తి సహకారం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సంఘం కార్యకలాపాలు కొనసాగాలన్నారు. అంతకుముందు గత ఏడాది నిర్వహించిన బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సహకరించిన, వివిధ గ్రామాల



కురుమ పెద్దలకు మరియు ఇతర కుల పెద్దలకు, ఇటీవల నూతనంగా గెలిచిన కురుమ ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్, చల్లూరు సర్పంచ్ భీమ గాని రూప బాలనరసయ్య,నర్సాపూరం సర్పంచ్ ఎమ్మా, నాగరాజు, రేణికుంట సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ బొంత సుధాకర్,చల్లూరు కురుమ కుల పెద్దలు మీసా బాలయ్య, కిష్టయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు దిడ్డిగ రమేష్, ఉపాధ్యక్షుడు బైకని తిరుపతి,మీస బాలమల్లయ్య, చెట్కూరి కుమార్, మరియు కురుమ కులస్తులు కురుమ సంఘం నాయకులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరారు బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపుర సుధాకర్ రెడ్డి అధ్యక్షులు జరిగిన సమావేశంలో ఐఎన్టీయూసీ ఏఐటీయూసీ సిఐటియు టి ఎన్ టి యు సి బీఆర్ఎస్ టి యు కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోనైనది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని తీవ్రంగా విమర్శించారు నాలుగు లేబర్ కోర్స్ పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు కార్మికులంతా సంఘటితంగా ఈనెల 12న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెలో పాల్గొని గరిడేపల్లి మండల కేంద్రంలో అక్కలు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమ్మె చేపట్టాలన్నారు సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పెట్టడం జరిగిందని దానిని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు మహాత్మా గాంధీ పేరు తొలగించి జిరామ్ పేరు పెట్టడం సిగ్గుచేటని అన్నారు పార్లమెంటులో ఆనాడు వామపక్ష పార్టీల ఎంపీలు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై కొట్లాడి ఉపాధి హామీ పథకానికి తీసుకువచ్చి జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య గారు సిఐటి యు సభ్యులు దోసపాటి బిక్షం, కుర్ర ఎంకన్న, కొత్తపల్లి రవి, చల్ల సుబ్బయ్య, ఏఐటీయూసీ నాయకులు సత్యనారాయణ చారి, పిట్ట వెంకటి, ఎంపీటీసీలు సందీప్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలోని త్రిపురారం కాలనీ గురువారం అంగన్వాడి కేంద్రంలో "సమీకృత శిశు అభివృద్ధి సేవా" (ఐ.సి.డి.యస్) పథకం పర్యవేక్షకురాలు (సూపర్వైజర్) మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన త్రిపురారం గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ సమక్షంలో పోషణ అభియాన్ క్రింద మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల బాల్యారంభ దశ అంగన్వాడీలోనే ప్రారంభం కావాలని, ఆటపాటల ద్వారా విద్యను అందించడం వలన పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఉప సర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ కూడా అంగన్వాడి పాఠశాలకే పంపించాలని సూచించారు. ఒకటవ వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య మాట్లాడుతూ అంగన్వాడీలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల తల్లులు,గర్భిణీలు,లబ్ధిదారులు, అంగన్వాడి టీచర్ శైలజ మొదలగువారు పాల్గొన్నారు.

## గుట్టలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

### గడపగడపకు వెళ్లి ఓటును కోరిన బీర్ల అయిలయ్య,మోత్కుపల్లి నర్సిహులు, నెలికంటి సత్యం



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 3వ వార్డు, 2వ వార్డు, 12వ వార్డుల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి పార్టీ అభ్యర్థులను అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే 12వ వార్డులో సీపీఐ అభ్యర్థిని కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షమైన సీపీఐ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములై సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, కృష్ణ, బంధారపు బిక్షపతి, భరత్ గౌడ్, ముకేర్ల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు, హేమెంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గట్టు హుండీ లెక్కింపు



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును శనివారం రోజున లెక్కింపు చేయగా గుట్ట కింద అమ్మవారి హుండీ ఆదాయం.3,79, 467/- రూ. గుట్ట పైన స్వామివారి హుండీ ఆదాయం.22,34,770/- రూ. మొత్తం 14 రోజులకు గాను రూ.36, 14,237/- లు, అన్నదానం రూ.46,739/- లు వచ్చినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం 12 రోజుల హుండీ ఆదాయం రూ.16,45,100/- పోల్చి చూడగా గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం రూ.9,69,137/- లు వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, వారాల రమేష్, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, శివ సాయి సేవ సంఘం సభ్యులు, విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా, నార్కట్ పల్లి బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..



కనగల్, మేజర్ న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తులు శుక్రవారం బారులు తీరారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి శివుడి విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారికి చీరే సారే ఒడీ బియ్యం సమర్పించుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డబ్బు చప్పుల నడుమ ఆలయ ప్రదర్శనలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు భక్తులెక్క గోత్రనామాలు చదివి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉంటే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు నాగోజు మల్లాచారి, దామోదర్ రావు ,సిబ్బంది రాజయ్య ,పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి ముందస్తుగా గుర్తిస్తే త్వరగా తగ్గించవచ్చు

**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో టి బి ఏ సి ఎఫ్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి మందులు వాడినట్లయితే క్షయ వ్యాధి నయమవుతుందన్నారు. ముఖ్యంగా రెండు వారాల నుంచి దగ్గు,దగ్గినప్పుడు రక్తంలో చారికలు పడటం, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలను ఉన్నట్లయితే తప్పనిసరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. మరియు గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్వో నరసింహ ఎం ఎల్ హెచ్పి అశోక్ ఏఎన్ఎం రేణుక ఆశ సైదమ్మ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కోదాడ, మేజర్ న్యూస్ః** దేశ కార్మిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు, మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నర్సింహ రావు అన్నారు. శుక్రవారం స్థానిక లాల్ బంగ్లాలో ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ నువ్వు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐ ఎఫ్ టీ యూ నాయకులు, కార్మికులు పారేల్లి నాగయ్య, డి రవి, సత్యనారాయణ రెడ్డి, విజయ్, వీరబాబు, రవి తేజ, ఖాసీం నర్సింహ రావు, త్రినేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి




**మోత్కూర్, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. విధుల పట్ల అలసత్వం వహించొద్దన్నారు. మున్సిపల్ కేంద్రాల్లో ఓటు హక్కు ఉన్నవారు ఈనెల 8,9 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికాలను సంప్రదించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలు, సూచనలు, బాధ్యతల గురించి వివరించారు. మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ 32 మంది పిఓలు,32 మంది ఏపీఓలను మోత్కూరు మున్సిపాలిటీ కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, ఎంపిఓ జనార్దన్ రెడ్డి, పిఆర్‌డి ఈ ఈ మంగులాల్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జల్ సేవ అంకలంపై గ్రామసభ..!



మర్రిగూడ, మేజర్ న్యూస్: మండలంలోని యరగండ్లపల్లి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అధ్యక్షతన జల్ సేవ అంకలంపై సమ్మర్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో విలేజ్ వాటర్ అండ్ సానిటైజేషన్ నియామకం చేశారు. శుద్ధమైన నీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైప్లైన్ లీకేజీ, ఇంటింటికి మరుగుదొడ్లు కట్టించడం, మోరీలు తీయించడం, ఇంకుడు గుంతలు తవ్విం చడం వంటివాటిపై ప్రత్యేకఫోకస్ చేయాలన్నారు.కార్యక్రమంలో వాటర్ డిఈ అజయ్, ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

## మహిళా సంఘం నూతన భవనానికి శంకుస్థాపన



**నాగారం,మేజర్ న్యూస్:** నాగారం మండలం ఈటూర్ గ్రామంలో అంచనా వ్యయం రూ.10 లక్షలతో మహిళా సంఘం నూతన భవనం నిర్మా ణానికి శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్ర మానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.రూ.10 లక్షల వ్యయంతో నిర్మించ నున్న ఈ నూతన భవనం మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమా లు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వం గూరీ దామోదర్, ఉపసర్పంచ్ నంగునూరు మంజుల,తహసిల్దార్ హరి కిషోర్ శర్మ,ఎంపీడీవో భీమ్ సింగ్,ఏపిఒ వెంకన్న పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి భవాని,ఆకుల బుచ్చిబాబు కడియం పరమేశ్వర్, మండల సమైక్య అధ్యక్షురాలు కనుకు ఉమ,పేరాల సునీత, జలాల్ ,వీరబోయిన ఉమా, విజయ,బండి అజయ్ యాదగిరి, రాములు శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో మంత్రి, ఎమ్మెల్యే విఫలం



**కోదాడ, మేజర్ న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో ఉత్తమ్ దంపతులు విఫలం విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్తుత్త మాటలు మాట్లాడే ఉత్తమ్ కుమార్ రెడ్డి పనికిరాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు మాటలతో రాజకీయం చేస్తున్నారు అని విమర్శించారు.30 పడకల నుండి 100 పడకల అసుపత్రి అప్గ్రేడ్ చేసింది నేను ఎమ్మెల్యే గా ఉన్న ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంజూర అయిందన్నారు. మేము చేసిన అభివృద్ధిని వారిచేసినట్లు గొప్పలు చెప్పు కుంటున్నారని అన్నారు .కోట్లలో అభివృద్ధి చేస్తున్నాం అని చెప్పడమే కానీ ఎక్కడ అభివృద్ధి శూన్యం అన్నారు.లిఫ్ట్ నిర్మాణంతో గొండ్రియాల రైతులకు నీటి ఎద్దడి సమస్య ఏర్పడింది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మున్సిపల్ ఎన్నికలలో షాడో ఎమ్మెల్యే సంబంధించిన వ్యక్తినిమున్సిపల్ చైర్మన్ చేయాలని చూస్తున్నారూ అని అన్నారు. జీ.వో లు లేకుండా అభివృద్ధి పనులు శంకుస్థాపన లు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో యురియా దొరకక రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవటం లేదని అన్నారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె నయుం,శెట్టి సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి.. మీలో ఒకడిగా ఉంటా



**కోదాడ,మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే మీలో ఒకడిగా ఉంటూ ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అభ్యర్థి చెలపాటి శివ అన్నారు. శుక్రవారం వార్డులోని కాంగ్రెస్ పెద్దలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ ఎంపీటీసీ అంబటి కర్ర శ్రీనివాస్, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు కందరమైన వీరస్వామి, అంబటి కర్ర వెంకటేష్, వేలాద్రి,రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యం మేలు..!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు తల్లులు పోషకాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యం సమృద్ధిగా ఉంటుందని అజిలాపురం గ్రామ సర్పంచ్ రొక్కం భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. అనుబంధ ఆహారం పౌష్టికాహారమును ప్రతి ఒక్క తల్లి, బిడ్డ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీలత శ్రీధర్ ,సిడిపిఓ సక్కుబాయి, సూపర్వైజర్ యశోద, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, అంగన్వాడి టీచర్ శోభ, జయమ్మ, ఆయా వెంకటమ్మ, గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని గంగోరిగూడెం గ్రామానికి చెందిన శవగోని వెంకటమ్మ నరసింహ ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకున్నారు.మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.17,500 రూపాయల సీఎం సహానిధి చెక్కును శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి కిరణ్ గౌడ్,జనగాం వెంకన్న గౌడ్ గ్రామ శాఖ నాయకులతో కలిసి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ అపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఉండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు వీరమళ్ళ ఈశ్వరయ్య గౌడ్,ఏనుగు నర్సిరెడ్డి,గోపగాని సైదులు గౌడ్,జనగాం జగతయ్య గౌడ్,గోపగాని అమరేందర్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గోపగాని దిలీప్ గౌడ్,గోపగాని వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ అభివృద్ధికి దోహద పడాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు వారు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల వ్యూహంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి తను చేసే అభివృద్ధి గురించి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల ఇన్ ఛార్జ్ సంధ్యారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి అభినందనలు



**మేళ్లచెర్వు, మేజర్ న్యూస్:** చతిస్గఢ్ రాష్ట్రం బిలాస్పూర్ లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 కబడ్డీ క్రీడలో హుజూర్నగర్ ట్రైబల్ గురుకుల పాఠశాల జాతీయ క్రీడాకారుడు భగవాన్ ను అభినందించిన ఎమ్మార్వో కవిత,ఎంపీడీవో సుమంత్ రెడ్డి , ఎంఈఓ సైదా నాయక్ ,హుజూర్నగర్ నియోజకవర్గ ఎంఈఓ లు హుజూర్నగర్ నియోజకవర్గ కేజీఎఫ్ సెక్రటరీ డి రవి,హుజూర్నగర్ నియోజకవర్గం వ్యాయామఉపాధ్యాయులు కే భగవాన్ ను మరియు ట్రైబల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి మధుకర్ గారిని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుగారు ఎం. శేఖర్ బాబు , పిఈటి పిడి ఏ కోటేశ్వరరావు,న వి కిషన్ ను అభినందించడం జరిగింది.

## సొసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందించాలి



మునగాల, మేజర్ న్యూస్: సొసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందించాలి. ఇతర గ్రామాల రైతులకు సొసైటీ నుంచి యూరియాను ఇచ్చేది లేకుండా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్రిశ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకున్న సొసైటీ పరిధిలో రైతులకు కాకుండా ఇతర గ్రామాల రైతులకు యూరియాని ఇవ్వడం వలన స్థానికంగా సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మొబైల్ యాప్ పై అవగాహన లేని రైతులు యూరియా దక్కను పరిస్థితి ఏర్పడింది. లేనిచో పాత పద్ధతినైనా అమలు చేయాలని, ఇతర గ్రామాలకు సొసైటీ నుంచి యూరియా ఇచ్చేది లేకుండా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు యూరియాను అందే విధంగా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర స్వరాజ్యం, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.ల

## తోట జ్యోతిశ్రీనివాస్ గెలుపు నల్లేరు మీద నడకే



**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట జ్యోతి శ్రీనివాస్ గెలుపు నల్లేరు మీద నడికేనని శుక్రవారం వార్డు ప్రచారంలో పాల్గొన్న పలువురు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా తోట జ్యోతి శ్రీనివాస్ ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. తను గెలిపిస్తే చిరకాలంగా వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సూరపల్లి రాధిక రమేష్‌ను గెలిపించాలి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరపల్లి రాధిక రమేష్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశం అన్నారు.. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 13 వార్డులో ఆయనతోపాటు వారు ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 13వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తమకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, గోలి యాదగిరి , కట్కూరి పాండు ,మక్తల నరసింహ, భారత భూషణం, సురపల్లి వాసు తదితరులు ఉన్నారు.

## గెలిపిస్తే 5వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా



**తిరుమలగిరి. మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో 5వవార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని బిఆర్ఎస్అభ్యర్థి మోడపు వీరన్న వార్డుప్రజలనుకోరారు. శుక్రవారం 5వవార్డులో బిఆర్ఎస్ కార్యకర్తలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే మున్సిపాలిటి అభివృద్ధిజరిగిందని అన్నారు. వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలనికోరారు. ఈకార్యక్రమంలో పుడమటి వెంకన్న, జంపాల వెంకన్న,అడ్డబొట్టు చారి, కృష్ణ, మల్లేష్, సుధీర్, ఈదయ్య, యాదగిరి, రాములుతదితరులు పాల్గొన్నారు.

## కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపించాలి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశం అన్నారు.. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 10 వార్డులో ఆయనతోపాటు వారు ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 10వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. 12.5 కోట్ల నిధులతో మినీ ట్యాంక్ బండ్ పనులను చేపట్టామని అన్నారు.వార్డు లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తమకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్ గౌడ్ మోటే రాజు, గునిగంటి వెంకటేష్ గౌడ్, ఏలే హరిశంకర్ ,గునిగంటి సుభాష్ గౌడ్, నక్కశ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలి




**నాగారం, మేజర్ న్యూస్:** నాగారం మండలం వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ గంట మహేందర్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ టెన్త్ క్లాస్ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతుల విద్యార్థులను గుర్తించి వారికి చదువుపై శ్రద్ధ పెరిగేలా ప్రోత్సహించి వారి ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా మార్గ నిర్దేశం చేసే గొప్ప కార్యక్రమాన్ని శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ తలపెట్టిందని విద్యార్థుల పట్ల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తలపెట్టిన గొప్ప యజ్ఞంలో విద్యార్థులు బాగా చదివి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం పొందిన వారికి 5 లక్షల రూపాయల నగదు, రెండవ స్థానం పొందిన వారికి మూడు లక్షల నగదు, జిల్లా టాపర్ కు రెండు లక్షల నగదు,నియోజకవర్గ స్థాయి టాపర్ కు వారికి లక్ష రూపాయలు,మండల టాపర్ గా నిలిచిన వారికి పదివేల రూపాయలు నగదు బహుమతి నీ శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తరఫున అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండగొర్ల ఎల్లయ్య, బోయిని లింగమల్లు, బండగొర్లజనార్ధన్, బొల్లం నరసయ్య, మెరుగు సోమేశ్, పాక మహేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

-యాప్ అమలును తక్షణమే ఎత్తివేయాలి
-రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి
-బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ



**మునగాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రైతాంగానికి సరిపడే యూరియా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత వేసవి సీజన్లో రైతాంగానికి కావాల్సిన యురియాని పంపిణీ చేయకుండా నూతనంగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయంతో క్షేత్రస్థాయిలో రైతాంగం ప్రతినిత్యం అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు, రైతులు తమ పంట పొలాలను వదిలిపెట్టి రెండు కట్టల యూరియా కోసం ఎరువుల షాపులు, సొసైటీల చుట్టూ తిరుగుతూ హరిగోసలు పడుతున్నారని కావున తక్షణమే యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసిన వారికి మాత్రమే యూరియా కట్టలు అందిస్తామనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు , పట్టాదారు పాసుపుస్తకంతో సంబంధం లేకుండా పంట పండించే ప్రతి రైతు భూమికి ఎలాంటి షరతులు లేకుండా సరిపడా యూరియా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ఎల్ పి రామయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి రంగమ్మ ఇంటింటి ప్రచారం



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో తన గెలుపు ఖాయం అన్నారు. తాను గెలవగానే వార్డు సమస్యల పరిష్కారానికి శ్రీ శ్రీకారం చుడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి ఓరుగంటి పాండు, వాడపల్లి స్టాలిన్, గు డుగుంట్ల సాయి, మునగాల ధనలక్ష్మి, వెన్ను పుష్పావతి, గట్ల గౌతం, గంధం వెంకట సాయి, మునగాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలిః సర్పంచ్ యాదమ్మ..



చింతపల్లి, మేజర్ న్యూస్ః అంగన్వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని. యాదమ్మ అన్నారు. పోలేపల్లి రాంనగర్ అంగన్వాడి సెంటర్లలో అక్షరాభ్యాసం, పోషణ, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతగోని.యాదమ్మ ,ఉపసర్పంచ్ పోలే.రాజు, సెక్రటరీ ప్రదీప్, సూపర్వైజర్ సుగుణ ,అంగన్వాడీ టీచర్లు శారదా, పద్మ ,ఆయాలు పర్వతమ్మ, ఆశా విమల , గ్రామ పెద్దలు దొంతగోని. శేఖర్ గౌడ్ ,తల్లులు, పిల్లలు పాల్గొ న్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పోషణపై అవగాహన కల్పించారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

**మునగాల, మేజర్ న్యూస్:** యువత సన్మార్గంలో నడవాలి అని ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ అన్నారు, గురువారం మండల పరిధిలోని సీత నగరం గ్రామంలో రాత్రి నిర్వహించిన పోలీస్ భరోసా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే.నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీసు భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నారు, యువత సన్మార్గంలో నడవాలని ప్రజలకు చట్టాలపై అవగాహన కనిపిస్తూ షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశచూపితే వాటికిఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. యువత అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీటీంకి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత



సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరన్న, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య చారి,కృష్ణ,సత్యం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కారు గుర్తుతోనే ఒకటవ వార్డు అభివృద్ధి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్



**చండూర్, మేజర్ న్యూస్:** కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజాకుమారి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆమె స్థానిక ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఒకటవ వార్డులో గడప గడపకు తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటా వెళ్లి ప్రజలను కలిసిన బిఆర్ఎస్ పార్టీ గతంలో అమలు చేసిన సంక్షేమ పథ కాలను వివరించారు. పేదలు, మహిళలు, యువతకు నేరుగా లబ్ధి చేకూరే లా పాలన సాగించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ గవర్నమెంట్ పని చేసిందని తెలిపారు.అలాగే వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యం ఇస్తానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్గా సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. దోటి యాదయ్య యాదవ్. కన గోని మల్లేష్. టిఆర్ఎస్ నాయకులు కొలుగూరి రాంగోపాల్. క నాగొని వెంకన్న పాల్గొన్నారు.

## 1వ వార్డులో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**నాయకురాలుగా కాదు సేవకురాలుగా పని చేస్తా. కల్లెట్ల చంద్రకళ మారయ్య**



చండూర్, మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ 1వ వార్డులో మహిళలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో వారి అభిమానులతో జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ మారయ్య. శుక్రవారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వార్డులో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కల్లెట్ల చంద్రకళ వెంకన్న. ని గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. వార్డు అభివృద్ధికి నాయకురాలిగా కాదు సేవకురాలిగా పని చేస్తానని తెలిపారు. మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వార్డుని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యధిక మెజారిటీతో కల్లెట్ల చంద్రకళ వెంకన్న చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి



చిలుకూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను రద్దు చేయాలని, యూరియా యాప్ తో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని, చిలుకూరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘం( ఫ్యాక్స్ ) కార్యాలయంలోకి సిబ్బందిని వెళ్ళనీయకుండా తాళం వేసి అనంతరం గోడౌన్ కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పెద్ద సెల్ ( టచ్ సెల్ ) ఉన్న రైతులే ఈ యాప్ ద్వారా యూరియా ఆన్లైన్ చేసుకుంటున్నారని చిన్న సెల్ ఫోన్ లు ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అత్యవసరమైన యూరియా సరఫరా సరిగా ఉండటం లేదని స్టాక్ వివరాలు కూడా సరిగా ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆన్లైన్ యాప్ రద్దు చేయాలని, యాఫ్ ను రద్దు చేయకపోతే యూరియా అందక అన్నదాతలు గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని, సొంత ప్రాంతంలోని సహకార సంఘంలో కాకుండా ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉన్న ఫ్యాక్స్లోయూరియా తీసుకోవాలంటున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం ఆందోళనకారంగా మారుతుందని రైతులు అంటున్నారు. ఈ విషయంపై ఫ్యాక్స్ సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ ను వివరణ కోరగా ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా రైతులు ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుంటే ఏ ప్రాంతంలోనైనా యూరియా దొరుకు తుందని అన్నారు. వ్యవసాయ అధికారులు ఈ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

## నిత్యవసర సరుకులను అందజేత



**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామానికి చెందిన గుగులోతు బద్రు / పెద్ద వీర్య గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబంతో కలిసి కష్ట కాలాన్ని ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ స్వాతి భాస్కర్ స్వయంగా వారింటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. కేవలం పరామర్శతోనే ఆగకుండా కుటుంబానికి ఉపయోగపడేలా బ్రెడ్ ప్యాకెట్లు సంత్రాలు (పండ్లు) రాగిజావా . ఉప్మా రవ్వ. మరియు ఇతర నిత్యవసర సరుకులు అందజేశారు.దేవుని గుట్ట తండాలో ఇలాంటి మానవత కార్యక్రమాలు మరింత మందికి అందించి ఆదర్శంగా నిలవాలని సర్పంచిని అభినందించారు.

## గెలిచిన వెంటనేవార్డులో సీసీ కెమెరాలు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** గెలిచిన వెంటనే 14 వ వార్డులో సీకే కెమెరాలు ఏర్పాటు చేస్తానని14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పంతంగి దశరథ అన్నారు. శుక్రవారం వార్డు ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. నేను కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే నా సొంత నిధులతో 14 వ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఇప్పటికే వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ప్రచారంలో వార్డు ప్రజలు తమ సొంత బిడ్డ వలె ఆదరించి ఆశీర్వదిస్తున్నారని ముఖ్యంగా మహిళలు, యువకులు, ఆడబిడ్డలు అండగా నిలుస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని వార్డులో ప్రతి ఇంటికి చేరవేస్తానని తెలిపారు.త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, నాయకులు పాండునాయక్, లింగంపల్లి సృజన్, వరిపల్లి శంకర్, వరిపల్లి లక్ష్మయ్య, ఉమేష్,వెంకటేష్, కృష్ణ, మహేష్, పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం



తుర్కపల్లి , మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ అంబటి సునీత కరుణాసాగర్ విద్యార్థులను పరిశీలించి దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస చారి, సుజాత, హరిత ,లక్ష్మీ, మాధురి, బిక్షమయ్య అంబాజీ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులు నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో పిఓ,ఏపీవో శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్. భాస్కర్ రావుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల విధుల నిర్వహణను ఉద్దే శించి మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికలలో ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పోలింగ్ కేంద్రా లలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఉందన్నారు . పోలింగ్ సామగ్రిని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి బాలెట్ పేపర్స్, పోలింగ్ బాక్సులు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం , సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాల న్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం నిక్ష్పాక్షకంగా ఉండా లని తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,తహసిల్దార్, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**మిర్యాలగూడ,(వేములపల్లి),మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగాబిజెపిప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12 న కార్మికవర్గం కర్షకులు ఐక్యమత్యంతోనిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలనిసీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం వేముల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిణిడా.సుచరితకు ఆశవర్కర్లతో కలిసి సమ్మె నోటీసుఅందజేశారు. ఈసందర్భం గాఅయనమాట్లాడుతూ గత పాలకుల నుండి ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కుల కోసం 29చట్టాలను సాధించుకోవడం జరిగిందని, పాత చట్టాలను రద్దు చేస్తూ బీజేపీ ప్రభుత్వం కార్మికులను మోసం చేసే విధంగా ఉన్న కొత్తచట్టాలను అమలుచేసి కార్మికుల పొట్టగూడుతూ నాలుగు లేబర్ కోర్లను తీసుకురావడం జరిగిందన్నారు. లేబర్ కోడ్ ల కారణంగా కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని, పనికి తగిన వేతనం అడిగే హక్కు కోల్పోవడమేకాకుండా పనిగంటలవిధానం మారుతోందన్నారు. ఇప్పటివరకు తమను క్రమబద్ధీకరించలేదని ఒప్పంద కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఆశ వర్కర్లను శాశ్వత ఉద్యోగుల గుర్తించాలని పోరాటం చేస్తుండగా ప్రభుత్వం వీరిని ఎలా తొలగించాలని ఆలోచనతోనే చట్టాలను రద్దు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు పిట్టల రాధిక, దైవకమ్మ, సుజాత, రజిత, నాగన్న, ఝాన్సీ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు.. వార్డుల అభివృద్ధికి మలుపు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపు వార్డుల అభివృద్ధికి మలుపు అని 13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భూక్యా కౌసల్య అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 13 వ వార్డులో వార్డు ఇంచార్జ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కస్పరాజు రమేష్ తో పాటు గడప గడపకు ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని భూక్యా కౌసల్య ఓటర్లను కోరారు.కౌన్సిలర్ గా గెలిపిస్తే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దు తానని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను భూక్యా కౌసల్య కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య మహేష్, బుచ్చి రాములు, అశోక్, బలెంల ఉప్పలయ్య, విజయ్, రవి, సతీష్, బాబు, కౌసల్య, జ్యోతి, ధనమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో గల పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి బీబీనగర్ గ్రామానికి చెందిన పేరబోయిన మమత బసవరాజ్ యాదవ్ తన వంతు సహకారంగా 25000 వేల రూపాయల విరాళం ఆలయ చైర్మన్ పంజాల కుమార్ గౌడ్ కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్,మాజీ సర్పంచ్ ఆల్వా సత్తిరెడ్డి,ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్,నాయకులు నోముల రాంరెడ్డి, మంచాల నరహరి, పంజాల బాలరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతులు



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ లో అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరిప్రసాద్ మాటా ్లడుతూ ఎలక్షన్ కమిషన్ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ విధులు నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రాంచంద్ర రావు,మండల విద్యాధికారి శాంతయ్య, మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి,ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో అధ్యాపక బృందం ఉదయంసమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉత్తమఉతీర్ణతకోసం కృషి చేస్తున్న ఈ సమయాన, విద్యార్థులు ఉదయం పూట ఎం తినకుండా వస్తూ మధ్యాహ్నం వరకు ఖాళీ కడుపుతో ఉండాల్సి వస్తున్నట్లు మాజి ఎంపిపి జడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వేంటనే స్పందించి,నేటి నుండి పరిక్షలు ఐపోయేంతవరకు గోలి ప్రణీత పింగ ల్ రెడ్డి తన సొంత నిధుల ద్వారా విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ విద్యార్థులలో ని ప్రతిభ .ఏ ఒక్క కారణంతో ఆగిపోవద్దు అని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేశ్ గౌడ్, మన్నే బాలారాజు,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజి మండల కోఅప్షన్ సభ్యులు ఎండీ .అక్బరు ,,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవి ,కాసుల వర లక్ష్మి మహెష్ గౌడ్ ,పంజాల ప్రవీణ్ గౌడ్ ,పాశం కవిత మహి పాల్ ,,సోమ శివకుమార్ ,నెల్లుట్ల శ్రీశైలం ,పిట్టల శ్యామల శ్రీనివాస్ ,బుర్రి సుదర్శన్ ,రొడ్డ శ్రీను ,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ .మెయిన్ ,తుమ ్మల నరసింహా రెడ్డి ,దెవరుప్పల శ్రీదర్. యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ , గొలనుకొండ వెంకటేశ్ ,,హాజి బాయ్ ,అకుల రఘు, ఎండీ .మస్తాన్ ,పంజాల వేణు గౌడ్,కాసుల అజయ్ కుమార్ , గొలనుకొండ శ్యామ్ ,బింగి చంద్రశేకర్ యాదవ్,ఎండీ,అస్లాం ,ఎండీ జహంగీరు,పొట్ట శరత్,అకుల భరత్ ఊటుకూరి నానీ, ఉపాద్యాయ బృందం పాల్గోన్నారు.

## 5వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
## -స్వతంత్ర అభ్యర్థి శివరాత్రి వెంకన్న



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఎన్నికల్లో 5వ వార్డులో నన్ను గెలిపిస్తే వార్డులోని సమస్యలను పరిష్కరిస్తూ, సర్వతోముఖాభి వృద్ధి లక్ష్యంగా పని చేస్తానని 5వవార్డు స్వతంత్ర అభ్యర్థి శివరాత్రి వెంకన్న అన్నారు. శుక్రవారం 5వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ బ్యాట్ గుర్తు పై ఓటువేసి గెలిపించాలని కోరారు. రాజకీయం అంటే అధికారం కాదు, అం కిత భావంతో కూడిన సేవ అని ఆయన అన్నారు,మెరుగైన మౌలిక వసతులు వార్డు లో నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తానని, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక శ్రీలత రాములు , చింతకాయల యాకస్వామి, కోటబత్తులసతీష్, బండి సోమన్న, నారబోయిన రాములు, చింతకాయల సత్తయ్య, శివరాత్రి ఎల్లయ్య, వీరమల్ల రాము, శివరాత్రి చంద్ర పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ టవర్ పనులను వెంటనే ఆపాలి

పనులను అడ్డుకున్న కురుమేడు గ్రామస్తులు.



**చింతపల్లి, మేజర్ న్యూస్:** కురుమేడు గ్రామంలో హనుమాన్ గుడి దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఎయిర్టెల్ టవర్ పనులను వెంటనే ఆపాలని గ్రామస్తులు అన్నారు. దీనిపై పలువురు అధికారులను కలిసినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎయిర్టెల్ టవర్ ఊరు మధ్యలో వేయడం వలన భవిష్యత్తులో వృద్ధులకు ,గర్భవతులకు, పిల్లలకు రేడియేషన్ ప్రభావం వలన తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని వారు అన్నారు. గ్రామంలో సర్వే నెంబర్ 92 లో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, గ్రామస్తులు అనుమతి లేకుండా టవర్ నిర్మించడం పద్ధతి కాదని దీనిపై ప్రజలు తీవ్రం నిరసన వ్యక్తం చేశారు. కుంభం. శ్రీశైలం గౌడ్,, నాదిరి. జంగయ్య, లింగస్వామి, రాఘవేందర్, శ్రీశైలం, పర్వతాలు , మంగయ్య ,రాములు, మహేష్ తదితరులున్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** కౌన్సిలర్ ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతానని 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎల్గూరి ఇంద్ర,వీరయ్య అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 11 వ వార్డు రాయని గూడెం ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.11 వ వార్డు ప్రజలందరూ పండ్ల బుట్ట గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డు ప్రజల పూర్తిగా మద్దతు ఉంది అని అన్నారు. ముఖ్యంగా మహిళలు, యువత నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. తాను గెలిస్తే వార్డు సమస్యలను నాయకుల, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. రోడ్డు నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం,లాంటి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలగబోయిన మధు, వినోద, వార్డు ప్రజలు భారీగా పాల్గొన్నారు. పాల్గొన్నారు.

